నవంబర్ 01, 2002

భారతీయ రిజర్వు బ్యాంకు

విదేశీ మారక నియంత్రణ శాఖ

కేంద్ర కార్యాలయం

ముంబాయి 400 001

ఎపి (డిఐఆర్ సీరిస్) సర్క్యులర్ సం.37

విదేశీ మారకంలో అధికృత డీలర్లందరికీ

మహాశయా,

**నివాసి విదేశీ కరెన్సీ (దేశీయ) ఖాతా - నివాసి వ్యక్తులకు సదుపాయం**

మే 3, 2000 తేదీ నాటి ఆర్‌బిఐ ప్రకటన సం. ఎఫ్ఇఎమ్ఎ.11/2000-ఆర్‌బి, నిబంధన 3 (iii) ప్రకారం యుఎస్ డాలర్ 2000 లేదా తత్సమానమైన మొత్తాన్ని ఉంచుకోవడానికి నివాసులకు అనుమతించకుండా జరిగిందని అధికృత డీలర్లకు తెలుసు. అయితే కరెన్సీ నోట్లు, బ్యాంకు నోట్లు, ట్రావెలర్స్ చెక్కుల రూపంలోని లాంటి విదేశీ మారకాన్ని :

ఎ) భారతదేశంలో వ్యాపారం లేదా మరేదయినా చేసి కాకుండా సేవలందించినందుకు చెల్లింపు విధానం ద్వారా భారతదేశం వెలుపల ఏదయినా స్థలాన్ని సందర్శిస్తున్నప్పుడు అతను ఆర్జించి ఉండాలి: లేదా

బి) అందించిన సేవలకు లేదా ఏదయిన న్యాయ సమ్మతమైన బాధ్యత పరిష్కరానికి గౌరవ పారితోషికంగా లేదా బహుమతిగా, భారతదేశ సందర్శనలో ఉన్న భారతదేశ నివాసి కాని ఎవరయినా వ్యక్తి నుంచి అతను ఆర్జించి ఉండాలి: లేదా

సి) భారతదేశం వెలుపల ఎక్కడయిన సందర్శనలో ఉన్నప్పుడు గౌరవ పారితోషికం లేదా బహుమతి ద్వారా అతను ఆర్జించి ఉండాలి: లేదా

డి) విదేశీ ప్రయాణాల కోసం అధికృత వ్యక్తి నుంచి అతను సంపాదించిన విదేశీ మారకంలో ఖర్చు కాని మొత్తాన్ని సూచించాలి.

2. మరింత సరళీకరణ దిశలో ఒక చర్యగా పైన ఎ నుంచి డి వరకు గల అంశాలలో పేర్కొన్న

వనరుల నుండి కరెన్సీ నోట్లు, బ్యాంకు నోట్లు, ట్రావెలర్ చెక్కుల రూపంలో ఆర్జించిన విదేశీ మారకంతో నివాసి విదేశీ కరెన్సీ (దేశీయ) ఖాతాగా ప్రసిద్ధమైన విదేశీ కరెన్సీ ఖాతాను, భారతదేశంలోని అధీకృత డీలర్ దగ్గర తెరిచి, ఉంచుకొని, నిర్వహించడానికి భారతదేశంలో నివసిస్తున్న వ్యక్తిని అనుమతించవచ్చునని నిర్ణయించడమైంది. ఖాతాకు చేసే డెబిట్‌లు, అమలులో ఉన్న విదేశీ మారకం నిబంధనల ప్రకారం, కరెంట్/మూలధన ఖాతా లావాదేవీల చెల్లింపు కోసమై ఉండాలి. ఈ ఖాతాను కరెంట్ ఖాతా రూపంలో నిర్వహించవలసి ఉంటుంది. దీనికి వడ్డీ చెల్లించరు. చెక్కు సదుపాయం ఉంటుంది. ఖాతాలో ఉండవలసిన నిల్వల మీద ఎలాంటి గరిష్ఠ పరిమితి లేదు.

3. ఆర్ఎఫ్‌సి (దేశీయ) ఖాతా తెరిచే సదుపాయం, క్రింద పేర్కొన్న సదుపాయాలకు అదనమని స్పష్టం చేయడమైంది.

ఎ) మే 3, 2000 తేదీ నాటి ప్రకటన సం.ఎఫ్ఇఎమ్ఎ. 10/2000 ఆర్‌బి, నిబంధన 5 పరిధిలో సమకూర్చిన ఆర్ఎఫ్‌సి సదుపాయం.

2) మే 3, 2000 తేదీ నాటికి ప్రకటన సం.ఫెమ.11/ఆర్‌బి - 2000 నిబంధన 3 ప్రకారం యుఎస్ డాలర్ 2000 లేదా తత్సమానమైన మొత్తం వరకు నగదు రూపంగా/లేదా ట్రావెలర్ చెక్కుల రూపంలో విదేశీ మారకాన్ని అట్టి పెట్టుకోవడం.

4. మే 3, 2000 తేదీ నాటి ఆర్‌బిఐ ప్రకటన సం.ఫెమ.10/ఆర్‌బి-2000, నిబంధనలను సవరిస్తున్న ప్రకటనను విడిగా జారీ చేయడం జరుగుతుంది.

5. భారత ప్రభుత్వం ప్రకటనను ప్రచురించే వరకు, నివాసి విదేశీ కరెన్సీ (దేశీయ) ఖాతాలను తెరవడానికి అధీకృత డీలర్‌లకు వస్తున్న అభ్యర్థనలను తమ సిఫార్సులతో సంబంధిత రిజర్వు బ్యాంకు ప్రాంతీయ కార్యాలయానికి పంపవలసి ఉంటుంది. అయితే, ఈ ఖాతాను తెరిచేటప్పుడు అధికృత డీలర్‌లు, మరే ఇతర దేశీయ ఖాతాను తెరవడానికి వర్తించే 'మీ ఖాతాదారు గురించి తెలుసుకోండి' మార్గదర్శక సూత్రాలకు లోబడి కార్య విధానాలు పాటించాలి.

6. అధీకృత డీలర్‌లు, ఈ సర్క్యులర్‌లోని అంశాలను తమకు సంబంధించిన విభాగల దృష్టికి తీసుకువెళ్లాలి.

7. ఈ సర్క్యులర్‌లో ఉన్న ఆదేశాలను విదేశీ మారకం నిర్వహణ చట్టం 1999 (42 ఆఫ్ 1999) సెక్షన్ 10(4), సెక్షన్ 11(1) పరిధిలో జారీ చేయడమైంది.

మీ విధేయులు

(గ్రేస్ కోషీ)

చీఫ్ జనరల్ మేనేజర్